నేటిధాత్రి ®
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

Saturday 18-05-2024 Pages :10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 40 Rs 6.00






# BRS Tickets Given To Deceivers

## Party Cadre Alleging In Open



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

- Didn't bother hard work of party workers
- The relentless work of in-charges remain vain
- In-charges who worked hard deluded
- Tickets given to those who brought the party to the stage of collapse
- Party candidates expressed their anger against cadre
- Just before poling candidates declared helplessness
- 'It is not possible': candidates told to party workers
- 'Party has given nothing' candidates said in open
- 'Party left us in utter confusion by giving the ticket': Candidates
- Some of them abused KCR in front of party cadre
- Candidates behaviour left party workers remain in surprise
- At first they wanted tickets, later expressed reluctance
- This is unreliable behaviour of those who enjoyed power
- They kept party given money without spending
- Candidates disgraced the party in front of workers
- Party workers left in utter confusion with the attitude of the candidates
- Some candidates indirectly incited the people to vote in favour of BJP
- They destroyed the hopes of KCR
- Before elections 'car' remain in much popularity
- After elections BRS disappeared in discussions
- Entire mistake lies on the candidates
- Winning chances only depend on KCR!

HYDERBAD,NETIDHATHRI:

Accepting the rightful criticism is one among the leadership qualities. A rightful leader always introspect himself on the allegations and criticisms rising by the opponents and people. 'I know everything', is the aspect keeps a leader in adamant position and keeps him distance away from his well wishers. A leader may be strong enough to lead his party, at the same time he must require to hear what others saying. He must take the advices and suggestions from his fellow leaders. After discussing the pros and corns, a final decision shall be made which benefits not only for himself but also for his followers. Especially those who are in politics and in higher positions must require the suggestions from his fellow leaders. So the indications of advisory board are must to follow. It must be remembered that in some cases, even the decisions made collectively after hectic discussions, given the results with failure, but in most of the occasions such type of decisions gives fruitful results. Now these types of discussions are most essential for BRS. Now thousands of dedicated leaders at lower level are ready to work for BRS party. BRS party cadre and followers are presents in lakhs in numbers. KCR still remain in the hearts of Telangana people. Telangana is heart beat for KCR. In this situation what is most important is to have clear understanding on what is happening in the party. Review is essential on the defeats facing by party and steps require preventing such defeats in subsequent years. Win and defeat is very common for a political party. Some parties remain in power gaining continuous victories in elections. BJP is best example for this. In Gujarat this party continuously came into power for seventh time. Now it has been expanding throughout the country. What is the main cause for this success is the question generally arises. The answer is Gujarat, because BJP built strong base in this state and with the experiences that it gained facilitated it to gain power in the Centre and now to persistent expansion in the country. Likewise Telangana State is the Base for BRS. KCR remain the powerful think-tank for the party. Top leadership is strategically very strong and moving forward the party with great confidence. It has plenty of leaders who have very much reputation among the people. Strong cadre is present at bottom which creating a strong base for the party. Entire future of the party lies in the hands of such party workers. It is said that, a review has been made on the causes for defeat faced during Assembly elections. Party leaders assured that they will take care of those mistakes not to repeat once again in these Parliament elections. One year before the Assembly elections 'Netidhatri' wrote number of stories on the party position. It also gave detail account of happenings inside the party fold. It also highlighted how Telangana transformed into green carpet with the construction of Kaleswaram Project. Then, why Telangana masses rejected the rule of KCR? He is the main cause for the transformation of state into rice bowl. Since one year 'Netidhatri' has continuously been cautioned the party leadership about the growing discontent in the state. It also suggested changing at least 30 MLAs who had facing head-wind in their constituencies. BRS leadership remain indifferent towards these warning bells and finally itself faced grave consequences for its mistakes committed with negligence. After losing the Assembly elections, BRS kept itself ready for Parliament elections. There is very little gap in between these two election. Even though people realised their mistake looked towards BRS to extend once again their support. But BRS is not in a position on understanding the mood of the people and did not take any steps to count the pulse of the state. People really felt that those who have great role in Telangana movement will get party tickets in these elections. Unfortunately BRS leadership which is unable to estimate the peoples pulse gave tickets those leaders who don't have good reputation among people. Even though people have very much affection towards the party, the party chosen candidates remain an obstacle for getting victory for whomever the people are not willing to give their votes in favour. Due to such candidates now the party fell in danger of facing defeat once again after Assembly elections.

Whoever may think what they feel right, 'Netidhatri' never sit ideal without exposing the fact. Now what the party workers are saying is correct. Whether party gave tickets in forced manner or leaders really wanted is not related point to party workers. Their main duty is to work hard for the victory of the candidate chosen by the party. There are allegations that some candidates who are in fray not only ignored but also despised the party workers and some leaders went further to subject them to harassment. Such attitude of those candidates wounded the hearts of cadre. Really speaking party candidates never put their efforts even ten percent of hard work made by party workers not caring the scorching sun. During the road shows of KCR, candidates had shown some excess show and after that they never shown any interest in participating the campaign. Only in-charges and party workers have made extensive campaign for the victory of the party candidates. This attitude of the candidates has been unanimously exposing by all party workers in the state. All these things shall be known to party high-command. Some leaders who got the party tickets left the party and joined in other party and got tickets from that party and contested the elections. Really saying they have challenged the leadership of KCR. In order to give them a befitting reply, the candidates who are in the fray must work hard to win the elections. Finally KCR came for the campaign but those leaders didn't show any gratitude to the leader. Exactly at the time of poling these leaders declared their helplessness, totally relaying on the false campaign made in social media in favour of other party candidates. Unfortunately they didn't believe the news coming in favourable media. After Assembly elections KTR raised the importance of required social media in 30 numbers. Then why he did not take steps towards this direction? Why the party greatly neglected Netidhatri that working for two decades for the sake of party. Party failed to recognise the selfless services rendered by media like Netidhatri. The media that worked for the party has its own selfish mottos. Likewise party candidates have not bothered about cadre. It seems BRS repeated the same mistake committed during Assembly elections.

When KCR came for campaign there appeared some josh among party and people. Unfortunately this josh didn't appear on the day of polling. Why? Party failed to recognise the discontent among the party workers is the reason. Some leaders who contested have their own selfish mottos but never bothered about the fate of the party.

Some party leaders for their astonishment said that what party has done for the sake their benefit. 'We have sacrificed for the sake of the party' they continued. Those leaders are not given the tickets for the first time. During KCR tenure they enjoyed number of posts and benefited from the party. Then, how they were able to speak like this? Really it is a puzzle. Since ten years who enjoyed the power, now speaking like this means, it exposed the real face of them. Then what about party cadre who have been relentlessly working hard for the growth of the party? In any party if one wants to become Sarpanch, Manal President then MLA ... climbing this ladder is most difficult. To become MLA, an average party worker waits for life long period. In some cases some may change the party to reach immediate higher position. So many party workers put their full efforts and relentlessly work hard to make their dream of become MLA in to reality. Unfortunately now so called leaders are raising their voice against the party and leadership means it is nothing but ingratitude towards party. Those who got MP tickets now, if tried to get win more number of MLA seats in previous elections, their victory might have become cakewalk. These leaders relinquished to help MLA candidates in the previous elections. Like that they remain main cause for the own party fellow leaders. This never goes without giving result. That result is waiting for them in the form of defeat. Some candidates abused BRS top leadership in front the cadre. Can you expect any support for the party from such indifferent leaders? Party workers also fed up with the attitude of such leaders. Before elections those who wanted tickets, after getting them asked for party support. In such situation party in-charges worked hard to get victory for the party candidate. When candidates not interested to spend money, these in-charges spent lakhs of rupees for campaign. If such candidates emerge victorious, can we expect gratitude from them? Candidates are responsible, for the people not showing any interest towards BRS on polling day. BJP candidate who fought the election for Hyderabad seat, has relentlessly worked hard even not caring of eating and sleeping. Any BRS candidate at-least worked 10% of it? Even if BRS candidates win the elections, really it is nothing but the life given by KCR. It is not correct for the leaders to make KCR distance away from the Telangana people.

Scan QR to hear and read this news in our Netidhatri

నేటిధాత్రి ®

TELUGU DAILY

Saturday 18-05-2024 Pages :10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 40 Rs 6.00







# Is It Possible Fine Rice Cultivation In Telangana?

- Fine rice distribution to poor is good thought
- Are Telangana lands are suitable?
- Fine rice cropping period is long
- Is there sufficient water facility?
- Can a farmer sustain with two crops in the place of three crops?
- Pest control becomes costly
- At harvesting time sap sucking insects attacks will be more
- This experiment failed during BRS government
- Can farmers come forward for cultivating this crop?
- Well known to farmers which crops to grow
- Forceful cultivation reverse the results
- Government needed to review its thinking
- It shall also need to take the welfare of farmers
- Quality seeds must be supplied to farmers
- Is the seed required for Telangana is available?
- Government assistance is needed for fine rice cultivation
- Procurement price must be fixed at high
- Additional bonus must be paid to farmers
- It requires a particular time to purchase fine rice

HYDERBAD,NETIDHATHRI:

The indication given by Telangana Chief Minister Revanth Reddy about distributing fine rice to poor people is welcoming one. He also said about the bonus only be given for fine rice crops is causing flutter among farmers. When previous BRS government under the rule of KCR decided to make the farmers to cultivate fine rice crop, the same Revanth Reddy opposed that idea. Who gave him this same advice that he opposed once is the question rising by the people with curiosity. Then he argued that KCR took this decision to spoil the lives of the farmers. That same Revanth Reddy now brought this idea into fore front now became a hot topic. Actually all the lands in Telangana are suitable for growing this fine rice crop. Kodada region that lies nearer to Vijayawada has suitable climate to cultivate this crop. This fine rice crop requires sufficient humidity in the weather which is not present in Telangana climate. So the dry climatic conditions in Telangana are not suitable for growing fine rice crop. Then government suggested the farmers to grow this crop when plenty of water is available but later it withdraw its suggestion probably after having an understanding on the prevailing weather conditions in the state. Later KCR supported to grow ‘doddu’ rice crops and faced severe criticism. Now Revanth Reddy has an intention to distributed fine rice to poor but Telangana farmers habituated to cultivate ‘doddu’ rice varieties. At the same time these varieties give much high production when compare to fine rice. That means per one acre a farmer can produce 30 to 35 quintals of ‘doddu’ rice giving Rs.60000 income. Even if fifty percent gone for investment the net profit remains at Rs.30000. When we come to fine rice it would not give more than 20 or 22 quintals. More than that it is highly impossible get more production. Whereas a farmer can produce even up to 40quintals of ‘doddu’ rice which more profitable for him.

The ‘Doddu’ variety rice cultivation also cost affected because there is no requirement of using more pesticides. Especially an average Telangana farmer has thorough idea on which crops to be grown. They have more knowledge on this when compare to agricultural scientists. Traditionally since generations together which crops are growing is well known to them. Cultivation of wheat is highly impossible in Telangana because of non suitable climate. In the state every region climate is suitable for some varieties of crops. For example North Telangana rice, maize and cotton crops are being cultivated. In united Warangal district rice, mirch and cotton crops are grown. The lands in Rangareddy are suitable to grow red gram and maize. Tandur ‘toor dal’ is famous throughout India. In neighbouring Karnataka red colour toor dall is being grown which is not cultivated in Telangana. In Nizamabad region red jowar and sugarcane crops are being cultivated. That means depending on soil suitable crops are grown. Now in this modern period with scientific approach crops are being cultivated with high yield varieties. In these circumstances no farmer comes forward to grow low yield varieties which are financially not profitable. In our country farming became like gambling. Hide and seek monsoons decides the fate of the farmers. When water facility was not available gingerly crop was grown in Telangana. Now due to plenty of water available, this gingerly crop disappeared. Once horse gram and jawar crops grown in Telangana in extensive manner but now we can’t find the areas grown these crops. In the areas those lies nearer to cities now flowers and vegetables are being cultivated.

Before elections Revanth Reddy gave assurance to give bonus for all types of crops but now he confining it to fine rice is good thing. The cultivation of fine rice is only possible in Kharif season in the state. Really speaking fine rice gives profit because of selling cost is high. In the state plenty of water available only in Kharif season. Seed can be formed much strong due to availability of water. At the same time humid climate also favour for this crop. Where as in Rabbi season water is not available, climate also turn in to dry. These two factors turn negative for the cultivation of fine rice crops. At the same time the supporting price announced by the government is same for ‘doddu’ and ‘fine’ rice. At the same time there is no suitable market for fine rice. Millers purchase paddy from farmers for lower prices and sell them three times more cost and getting immense profits. Cost of production, long period for cultivation and lack of market facilities are making the farmers reluctant towards cultivating fine rice. KCR once tried to make the farmers to cultivate this rice and failed. So farmers again have been requesting Revanth Reddy not to do experiments on them. ‘Doddu’ variety crop will come to harvest within four months where as for fine rice it will take six months period. A farmer can cultivate three crops of ‘doddu’ rice per year but he can’t cultivate fine rice more than two crops. At the same time at the time of harvesting fine rice crop vulnerable for pests attacks. Those varieties available can’t sustain these attacks. Whereas, ‘doddu’ rice varieties can be able to sustain the pests attack. When we look into another angle, even if fine rice is cultivated in one crore acres, making available such huge quantity of seeds will become highly impossible. At the same time very year at the time of Kharif season farmers are being deceived with fake seeds. This problem is still being persisted. Every government gives assurances to take stern action on such fraudulent seed companies. Till now how many such companies get punished? In this back ground without giving any encouragements, it is better for government not involve in farmers activities. So it is better to give bonus to all crops as announced during elections campaign.

Scan QR to hear and read this news in ourNetidhatri

# నేటిధాత్రి

నిష్పక్షపాత వార్తల నిజరూపం

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

శనివారం 18-05-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 41 రూ॥ 6.00










# ఏపికి హోదా!

# తెలంగాణకు వద్దా?




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


## ఏపి మీద వున్న ప్రేమ... తెలంగాణ మీద లేదా?

## కాంగ్రెస్ విచిత్ర వైఖరి! బీజేపీది వింత ధోరణి.

## ఈ అంశంలో బీఆర్ఎస్ సుద్దపూస కాదు.

- తెలంగాణపై ఇంకా చిన్నచూపేనా!
- ఇప్పుడు కూడా శీతకన్నేనా?
- కేంద్రంలో అధికారంలోకి వస్తే ఏపికి హోదా మీద కాంగ్రెస్ తొలి సంతకమా!
- తెలంగాణకు విభజన హామీలు ఉత్తమాటేనా!
- తెలంగాణలో అధికారం కావాలి.
- తెలంగాణ నుంచి ఎంపీ సీట్లు కావాలి.
- తెలంగాణకు నిధుల విషయంలో చేతులెత్తేయాలి.
- తెలంగాణ ఇవ్వడమే కాంగ్రెస్ దృష్టిలో వరమా!
- బీజేపీ కంటికి అరవై ఏళ్ల గోస గుర్తు లేదా!
- కాంగ్రెస్ నేతలకు పట్టి లేదు.
- బీజేపీ అడిగినా పట్టించుకోదు.
- పదేళ్లలో బీఆర్ఎస్ కేంద్రంతో ఒక్కనాడూ కొట్లాడింది లేదు.
- నాయకులకు అడిగేందుకు నోరు రాదు.
- ఏపి మీద ఎనలేని ప్రేమ.

**హైదరాబాద్,నేటిధాత్రి:**

ముందుగా ఒక్కమాట...ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు తప్ప, రాజకీయాలకు తావులేదు. సంకుచిత అభిప్రాయం అసలే కాదు....తెలంగాణ రాష్ట్ర విభజన జరిగిన నుంచి కాంగ్రెస్ పార్టీ ఒక మాట పదే పదే చెబుతోంది. ముఖ్యంగా రాహుల్ గాంధీ ఎన్నికల ప్రతి సందర్భంలోనూ చెబుతున్నారు. తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తాం... అంటున్నారు. అయినా ఆంధ్రప్రదేశ్ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించడం లేదు. ఇప్పట్లో ఆదరిస్తారన్న నమ్మకం అసలే లేదు. కాని పదేపదే ఆంధ్రప్రదేశ్ ప్రజల ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ పాకులాడుతోంది. కాంగ్రెస్‌ను ఆదరిస్తున్న తెలంగాణకు

10లో

# మేకప్ ఆర్టిస్ట్ హత్య కేసులో నిందితుడి అరెస్ట్




**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి జిల్లాకు చెందిన మేకప్ ఆర్టిస్ట్ చెన్నయ్య (తేజ) హత్య జరిగిన విషయం తెలిసిందే. బోరబండ పోలీసుల వివరాలు.. యూసుఫ్గూడ వెంకటగిరిలో ఉండే చెన్నయ్యకు రహమత్నగర్ వాసి సంపత్ యాదవ్ (19)కు పరిచయముంది. ఈక్రమంలో మంగళవారం రాత్రి సంపత్, చెన్నయ్య కలిసి నిమేమే గ్రౌండ్లో అసహజ శృంగారానికి పాల్పడ్డారు. ఈసమయంలో సంపత్ తన వద్ద ఉన్న కత్తితో చెన్నయ్యను చంపాడు. సంపతు పోలీసులు అరెస్ట్ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి



**మణుగూరు, నేటిధాత్రి :**
రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి చెందిన ఘటన శుక్రవారం మణుగూరు మండలంలో చోటుచేసుకుంది. మణుగూరు నుంచి రాజుపేట వెళ్లే రహదారి వద్ద ఆటోను కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్కు తీవ్ర గాయాలు కాగా మణుగూరు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే డ్రైవర్ మార్గమధ్యలోనే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# యూపీఐ పేమెంట్స్లో ఇండియా టాప్




**డెస్క్, నేటిధాత్రి :**
డిజిటల్ చెల్లింపుల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉందని గ్లోబల్ డేటా సంస్థ నివేదిక వెల్లడించింది. దీని ప్రకారం.. 2023లో భారత జనాభాలో 90.8% యూపీఐ ద్వారా లావాదేవీలు చేస్తున్నారు. 2024 ఏప్రిల్లో ఏకంగా రూ.19.64 లక్షల కోట్ల ట్రాన్సాక్షన్లు జరిగాయి. ఇక ఈ మే తొలి 15రోజుల్లోనే రూ.10.70 లక్షల కోట్ల పేమెంట్స్ జరిగాయి. స్మార్ట్ఫోన్ల వాడకం పెరిగే కొద్దీ డిజిటల్ పేమెంట్స్ పెరుగుతాయని ఆ సంస్థ అంచనా వేసింది.

# అందుబాటులోకి రాయితీ పచ్చిరొట్ట విత్తనాలు

**లక్షెట్టిపేట (మంచిర్యాల), నేటిధాత్రి:**
మండలంలోని రైతులకు వానకాలం సీజన్ కు గాను పచ్చిరొట్ట విత్తనాలు అయిన జీలుగ విత్తనాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం–జెండా వెంకటాపూర్ లక్షెట్టిపెట్ నందు అందుబాటులో కలవు. విత్తనాలు శనివారం నుండి అనగా 18 మే 2024 నుండి అందుబాటులో ఉంటాయి. జీలుగ విత్తనం 30 కిలోల బ్యాగ్ ధర 1116/- రూపాయలు.
జీలుగ విత్తన బ్యాగులను రెండున్నర ఎకరాల కు ఒక బ్యాగు చొప్పున సరఫరా చేయడం జరుగుతుంది.
విత్తనాలు కావలసిన రైతులు పట్టా పాస్ పుస్తకం మరియు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకొని
లక్షెట్టిపెట్ క్లస్టర్ రైతులు అయిన లక్షెట్టిపెట్, ఇటిక్యాల, ఉత్కూర్ గ్రామ రైతులు రైతు వేదిక, లకేట్టిపెట్ నందు వ్యవసాయ విస్తరణ అధికారిణి %జష్ట్ర%. ప్రసన్న 9281036193
జెండా వెంకటాపూర్ క్లస్టర్ రైతులు అయిన జెండా వెంకటాపూర్, తిమ్మాపూర్, లింగపూర్, బలరావుపేట్, రంగపెట్, తలమల గ్రామ రైతులు రైతు వేదిక, జెండా వెంకటాపూర్ నందు వ్యవసాయ విస్తరణ అధికారి %ూ%. గోవర్ధన్ రెడ్డి 9281036192
దౌడేపల్లి క్లస్టర్ రైతులు అయిన దౌడేపల్లి, చందారం, చల్లంపేట, గ్రామ రైతులు రైతు వేదిక, డౌడేపల్లి నందు వ్యవసాయ విస్తరణ అధికారి %ూ%. శ్రీనివాస్ 9281036191
వెంకట్రావుపేట్ క్లస్టర్ రైతులు అయిన వెంకటరావుపేట్, ఎల్లారం, కొత్తూరు, మోదేల గ్రామ రైతులు రైతు వేదిక, వెంకట్రావుపేట్ నందు వ్యవసాయ విస్తరణ అధికారిణి %వీ%. అనూష 9281036195
పోతేపల్లి క్లస్టర్ రైతులు అయిన పోతేపల్లి, గుళ్ళకోట, మిట్టపల్లి, లక్మిపూర్ గ్రామ రైతులు రైతు వేదిక, సురారం నందు వ్యవసాయ విస్తరణ అధికారిణి ఇర్ఫానా యాస్మిన్ 9281036194
సంప్రదించి టోకెన్ తీసుకొని
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం–జెండా వెంకటాపూర్ , లక్షెట్టిపెట్ నందు అందజేసి విత్తనాలను పొందగలరు.
విత్తనాలు శనివారం నుండి అనగా 18 మే 2024 నుండి అందుబాటులో ఉంటాయి.


# ఎట్టి అబ్బయ్య కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

**గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :**
గుండాల మండలం పోతిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం అంగవైకల్యం కలిగిన ఎట్టి అబ్బయ్య ఇల్లు గురువారం రాత్రి కురిసిన వర్షానికి ఇల్లు కూలిపోవడం జరిగింది.రెక్కాడితే గాని డొక్కాడనీ అబ్బయ్య కుటుంబం నిన్న కురిసిన వర్షానికి గ్రామం లోని ప్రజలు కూడా ఆవేదన వ్యక్తం చేశారు. నెలసరి పింఛన్ తో జీవనం గడుపుతున్న అబ్బయ్య కుటుంబాన్ని ప్రభుత్వమే బాధ్యతాయుతంగా ఆదుకోవాలని గుండాల మండల ప్రజాప్రతినిధులు ఎంపీపీ ముక్తి సత్యం, జడ్పిటిసి వాగబోయినా రామక్కమాజీ గుండాల సర్పంచ్ కోరం సీతారాములు కోరారు.



# సీఎంని కలిసిన సోషల్ మీడియా కోఆర్డినేటర్

**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని గుంటూరు పల్లి గ్రామానికి చెందిన మక్కెన కార్తీక్ ఇటీవల జరిగిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ల మీటింగ్లో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలవడంలో కీలక పాత్ర వహించిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ లందరినీ సమయం కేటాయించి కలుస్తానని మాట ఇచ్చి ఆ మాట నిలబెట్టుకున్న వ్యక్తి సీఎం ఎనుమల రేవంత్ రెడ్డి అని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి కోఆర్డినేటర్లు అందరినీ కూడా పిలిపించి ప్రతి ఒక్కరితో ఫోటో దిగి వారికి సమయం కేటాయించడం అనేది చాలా సంతోషాన్ని కలిగించింది. అని ప్రతి సామాన్యుడికి అందుబాటులో ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు, ముఖ్యమంత్రి నాలాంటి సోషల్ మీడియా కోఆర్డినేటర్లను గుర్తించి ఫోటో దిగి ప్రోత్సహిస్తూ ఇలాగే కాంగ్రెస్ కి మీ కృషి ఉండాలని మీరు చేసిన కృషి ఎనలేనిది అని అభినందించారు.నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర మంత్రివర్యులు ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కి భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు కి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.



# ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్నను గెలిపించండి

- ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులుగా పనిచేయాలి.
- జడ్పీటీసీ . సభ్యులు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గుడి వంశీధర్ రెడ్డి.

**రఘునాథపల్లి (జనగామ), నేటి ధాత్రి :**
గత ప్రభుత్వ అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచడం కాక నిత్యం ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతికగా మారిన జర్నలిస్టు తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టబద్దులకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు లింగాల గణపురం జడ్పిటిసి సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఖమ్మం,వరంగల్, నల్లగొండ పట్టా బద్దుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రశ్నించే ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికులుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 27న జరగనున్న జరగబోయే పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్న విజయంకై నియోజకవర్గం లోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పట్టల వద్దకు వెళ్లి మల్లన్న గెలుపు కోసం నియోజకవర్గ పట్టబదులకు ఎంత అవసరమైన తెలియపరచాలని సూచించారు జర్నలిస్టుగా పనిచేస్తున్న తీన్మార్ మల్లన్న గత ప్రభుత్వం పై అనేక పోరాటాలు చేశారని ఆయన



వివరించారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిస్తే పట్టబద్దుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారు అన్నారు.

# నంబర్ ప్లేట్ లేకుంటే వాహనం సీజ్ : తెలంగాణ పోలీస్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఇటీవల హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్ కేసులు ఎక్కువయ్యాయి. రోడ్డుపై ఒంటరిగా వెళ్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకుని కొందరు చైన్ స్నాచర్లు మెడలో వస్తు వులు కట్టేస్తున్నారు. ఒక్కోసారి మహిళలు తీవ్రంగా గాయపడడమే కాదు.. మృత్యువాత పడుతున్న ఘటనలు అనేకం వెలుగులోకి వస్తున్నాయి. అలాంటి వారిని పట్టుకోవాలంటే పోలీసులకు నెంబర్ ప్లేట్లు చాలా ముఖ్యం. అయితే ఇటీవల ఇలాంటి సందర్భాల్లో సీసీ కెమెరా లను పరిశీలించగా చాలా మంది నంబర్ ప్లేట్ లేని వాహనాలను నడుపు తున్నట్లు తేలింది. కాగా దొంగలు నడిపే బైక్స్, కార్ల నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేస్తు.. అర్థం కాని నెంబర్ల ఉపయోగిస్తున్నారు. దీంతో దొంగలను పట్టుకోవడం పోలీసులకు పెద్ద సవాల్గా మారింది. ఈ క్రమంలో హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఎక్కడ పడితే అక్కడ సీజ్ చేయాల ని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు స్పెషల్ డ్రైవ్లు నిర్వహిస్తున్నారు. సెంట్రల్ జోన్ డీసీపీ ఆధ్వర్యంలో సైఫాబాద్ పోలీసులు చేపట్టిన డ్రైవ్లో నంబర్ ప్లేట్లు లేని పలు వాహనా లను ఈరోజు సీజ్ చేశారు. తొలిరోజు 20కి పైగా బైక్ల ను సీజ్ చేశారు. సిబుక్ లో ఉన్న కొత్త నంబర్ ప్లేట్లను బిగించిన తర్వాతే వాహనాలను ఇస్తామని పోలీసులు అంటున్నారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిలో యువతే ఎక్కువని అధికారులు చెబుతున్నారు. ఈ విషయంలో తల్లిదండ్రు లు తమ పిల్లలను అప్రమత్తం చేయాలని కోరారు. నెంబర్ ప్లేట్ తారుమారు చేసినా, స్టిక్కర్లు కనిపించకున్నా బండిని సీజ్ చేస్తా మని పోలీసులు వార్నింగ్ ఇచ్చారు...



# అకాల వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండల కేంద్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొలం పనుల కోసం వెళ్లే రైతులు చెరువులో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు ప్రజలు అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటికి వెళ్ళవద్దని ఈ అకాల వర్షాల వల్ల రోడ్డుపైన డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్లే సమయంలో గాలి దుమారాంకు చెట్లు విరిగి అవి మీ పైన పడవచ్చు విద్యుత్ స్తంభాలు విరిగి తీగలు కింద పడవచ్చు రోడ్డుపై వెళ్లి ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు మెరుపులు వచ్చినప్పుడు చెవులు మూసుకుని మోకాళ్ళ పైన కూర్చోవాలి అప్పుడు పిడుగులబారిన పడకుండా ఉంటారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సామామూర్తి కోరారు.




# ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

- ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సైనికులా పనిచేయాలి
- దుమ్మగూడెం మండలకాంగ్రెస్ అధ్యక్షులులంక శ్రీనివాసరావు (అబ్బులు)

**డెస్క్, నేటిధాత్రి :**
ప్రశ్నించేగొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి గత ప్రభుత్వం లో జరిగిన అరాచకలనఎ ప్పటికపుడు ప్రజల ముందు ఉంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఖమ్మం నల్గొండ వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకారమైన విషయం అని దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గవ్యాప్తంగా ప్రతి గ్రామం లో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతిఒక్క కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పనిచేసి తిన్మార్ మల్లన్నకు మొదటి ప్రాదాన్యా ఓటు వేసే విధంగా సహకారం అందిచలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దుమ్మగూడెం మండలఅధ్యక్షులు లంక అబ్బులు పిలుపునిచ్చారు.



# ఈ వీయంల వద్ద భద్రతను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
ఈ నెల 13న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో పాలమూరు యూనివర్సిటీ నందు ఈవీఎం లు భద్రపరచిన స్టాంగ్రూమ్ ల బందోబస్తును జిల్లా ఎస్పీ శ్రీ హర్షవర్ధన్, ఐపీఎస్ తనిఖీ చేశారు. భద్రతా ఏర్పాట్లు ఎప్పటి కప్పుడు 24/7 మూడంచెల భద్రతా నిఘా పెట్టాలని అలాగే సీసీ కెమెరా అబ్జర్వేషన్ సక్రమంగా వుండేలా అధికారులకు ఆదేశాలు జారీచేసారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రాములు, ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీసీఆర్ బీ,డీఎస్ స్పీ రమణా రెడ్డి వున్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

**ఓసి ప్రాజెక్టు అధికారి గోవిందరావు**

**రామకృష్ణాపూర్ , నేటిధాత్రి:**
పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను సైతం తీసుకోవాలని రామకృష్ణాపూర్ ఉపరితల గని ప్రాజెక్ట్ అధికారి ఎం గోవిందరావు పిలుపునిచ్చారు. శుక్రవారం రామకృష్ణాపూర్ ఉపరితల గనిలో మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా హరిత ర్యాలీ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి గోవిందరావు మాట్లాడుతూ.... కార్మికులు, ప్రజలు అందరూ తమ యొక్క జీవన శైలిని మార్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ సుధీర్ జక్కులవార్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఏ ఆంజనేయులు, ఉద్యోగులు, కార్మికులు, అధికారులు పాల్గొన్నారు.



# పట్టభద్రులకు ఉద్యోగ ఫలాలు అందాలి

**ప్రెస్ మీట్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల స్వతంత్ర అభ్యర్థి మిమిక్రీ రమేష్**


**భద్రాచలం, నేటిధాత్రి :**
చదువుకున్న పట్టభద్రులకు ఉద్యోగ ఉపాధి సౌకర్యాలు కల్పించాలని, ఎమ్మెల్సీగా తనకు ఒక్క అవకాశం ఇస్తే పట్టభద్రులకు ఉద్యోగ ఫలాలు అందేలా తనదైన శైలిలో ప్రయత్నిస్తానని ప్రముఖ అంతర్జాతీయ, సినీ మిమిక్రీ కళాకారులు, ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల స్వతంత్ర అభ్యర్థి మిమిక్రీ రమేష్ వెల్లడించారు. భద్రాచలంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా భద్రాచలం రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాత్రికేయ సమావేశంలో మాట్లాడారు. రాజకీయాలకతీతంగా తాను స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో దిగానని తెలిపారు. ఈ మూడు జిల్లాల పరిధిలో ఉన్న గ్రాడ్యుయేట్స్ తో తనకు చక్కని సంబంధాలు ఉన్నాయని వెల్లడించారు. చదువుకున్న నిరుద్యోగులు ఎంతగానో ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలు తనకు తెలుసని పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో ప్రవేశించడానికి పట్టభద్రులు తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. భద్రాద్రి రాముని దీవెనలతో తాను ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుస్తానన్న నమ్మకం తనకుందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, పేదల సంక్షేమం కోసం, యువత బాగు కోసమే తాను ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో దిగానని తెలిపారు. తనకు అందరితో పరిచయాలు ఉన్నాయని, తాను గెలిస్తే తప్పకుండా యువత అభివృద్ధికి పెద్దపీట వేస్తానని తెలిపారు. విద్యారంగంలో ఇంకా చక్కని మార్పులు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. నిరుద్యోగ సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనేకమంది యువత డిగ్రీ, పీజీ పట్టా పుచ్చుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక పడరాని పాట్లు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతం కంటే చదువుకునే వారి సంఖ్య బాగా పెరిగిందని, కానీ అందుకు తగ్గ ఉద్యోగ ఉపాధి అవకాశాలు మాత్రం పెరగటం లేదని, పెద్ద సంఖ్యలో నోటిఫికేషన్లు విడుదల చేసి యువతను ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని ఆయన డిమాండ్ చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన సీరియల్ నెంబర్ 31 లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో రమేష్ మిత్రులు ఎస్.కె అజీమ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులను దగా చేస్తే సహించొద్దు

**తుడుందెబ్బ అధికారులకు వినతి.**

**గంగారం, నేటిధాత్రి :**
రానున్న వ్యవసాయ కాలంలో రైతులకు కావాల్సిన అన్నీ రకాల ఎరువులు,విత్తనాలు పురుగు మందుల అమ్మకాల్లో ప్రభుత్వ నిర్ణయ ధరలను అతిక్రమించి అమ్మకాలు జరుపుతే విక్రయ దారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ కొత్తగూడ తహసీల్దార్,అగ్రికల్చర్ అధికారులకు మెమో రాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్న తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి,మాట్లాడుతూ కొత్తగూడ, గంగారం మండలాలలో వడ్డీ వ్యాపారులు ఇష్టా రాజ్యాంగ దోపిడీ చేస్తూ అక్రమ సంపాదనే ద్యేయం గా ముందస్తుగా వ్యవసాయ కాలం కు ముందుగానే విత్తనాలు,ఎరువులను దిగుమతి చేసి అక్రమ వడ్డీ వేసి దోపిడీ చేస్తున్నారని ఇది అధికారులకు తెలిసినా అక్ర మార్కులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వడ్డీ వ్యాపారులకే కొమ్ముకస్తున్నారని ప్రభుత్వ ఆగ్రోస్,%ాణమీా% కౌంటర్ లు ఉన్నా అవి రైతులకు నిరూపయోగం అవుతున్నాయని ఈ కౌంటర్ లకు దిగుమతి అవుతున్న ఎర్వులు,విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందచేయగా అధికారులు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారని తెలియచేశారు కార్యక్రమం లో ఈక విజయ్,కల్తీ లచ్చయ్య,సుకెందర్,లు పాల్గొన్నారు.



# ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

**డెస్క్, నేటిధాత్రి :**
ప్రియుడి మోజులో ఓ భార్య తన భర్తను దారుణంగా హతమార్చిన ఘటన హైదరాబాద్లో జరిగింది. మధురానగర్ శిఖర అపార్ట్మెంట్స్లో విజయ్ కుమార్(40), శ్రీలక్ష్మి(33) దంపతులు నివాసం ఉంటున్నారు. వారికి ఇద్దరు పిల్లలు. అయితే ప్రియుడితో రాసలీలలకు అడ్డొస్తున్నాడని భావించిన శ్రీలక్ష్మి.. తన ప్రియుడు రాజేశ్(30), రౌడీషీటర్ రాజేశ్వర్ రెడ్డి(40)తో కలిసి భర్తను ఇంట్లోనే హతమార్చింది. భర్త గుండెపోటుతో చనిపోయాడని నాటకమాడింది. పోలీసుల దర్యాప్తులో అసలు విషయం బయటపడింది. ఇవాళ రాజేశ్వర్ రెడ్డితో సహా మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసున్నారు.

# పిడుగు పాటుకు బర్రె మృతి

**పాలకుర్తి, నేటిధాత్రి :**
పాలకుర్తి మండలం హరిజన కాలనీ గ్రామ పంచాయతీ చెందిన ఐలేని దేవేందర్ రావు కు చెందిన బర్రె పిడుగు పాటుకు గురై మృతి చెందింది. గురువారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు పిడుగు పడింది. ఇంటి ఆరు బయట కట్టేసిన బర్రెపై పిడుగు పడడంతో అక్కడి కక్కడే మృతి చెందింది. చనిపోయిన బర్రె విలువ సుమారు 70వేలు ఉంటుందని బాధితుడు దేవేందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పరిహార మిచ్చి ఆదుకోవాలని బాధితుడు కోరారు.



# బీఆర్ఎస్ పార్టీకి మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు రాజీనామా

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు సి. మధుసూదన్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన స్వయంగా ప్రకటించారు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేనందుకు ఆయన మనస్థాపానికి గురైనట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినా కూడా ప్రస్తుతానికి ఏ పార్టీలో చేరడం లేదని, తన రాజకీయ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఏ పార్టీలో చేరాలో నిర్ణయించుకుంటానని ఆయన తెలిపారు.



# శనివారం విద్యుత్ అంతరాయం

**కూకట్పల్లి, నేటిధాత్రి :**
శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్నగర్ 123 డివిజన్లోఉన్న కొన్ని ప్రాంతాల్లో ఉదయం 6 గంటల నుండి ఆరున్నర గంటల వరకు 11 కె.వి లక్ష్మీ నగర్ పీడర్ మరమ్మత్తుల కారణంగా 6-30 గంటల నుంచి 7 గంటల వరకు 11 కేవీ రెడ్డి కాలనీ ఫీడర్ ప్రాంతాల్లోని కొన్ని కాలనీ లైన్ బీకే ఎంక్లేవ్ అదేవిధంగా 7 నుండి 7:30 వరకు, 11 కెవి రామ్ నరేష్ నగర్ ఓ హెచ్ ఫీడర్ నందు కొన్ని ప్రాంతాలు రామ్ గణేష్ నగర్ లో ఉదయం 7:30 నుండి 8 గంటల వరకు 11 కెవి గోకరాజు ఫీడర్ మర మ్మత్తుల కారణంగా గోకరాజు రోడ్ లోని కొన్ని భాగాలు విద్యు తుండవ ని విద్యుత్ ఏఈ కేతావత్ హరి సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.విద్యుత్ ఉండని ప్రాంతాల్లోని వినియోగదారులు ఈ విషయమై ఏఈకీ సహకరించగలరని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలియజేశారు.




## ప్రభాస్ నుంచి సర్‌ప్రైజ్ న్యూస్

టాలీవుడ్‌తోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం కల్కి 2898 ఏడీ  సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని టాప్ బ్యానర్ వైజయంతీ మూవీస్ తెరకెక్కిస్తోంది. మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. పాపులర్ మ్యూజిక్ లేబుల్ సరిగమసౌత్‌తో మ్యూజికల్ జర్నీ షురూ చేస్తుందని మేకర్స్ ఓ ట్యూన్ షేర్ చేశారు. కాగా ప్రభాస్  తాజాగా పెట్టిన పోస్ట్ ఒకటి నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఇవాళ ఉదయం పాన్ ఇండియా స్టార్ ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. డార్లింగ్స్.. చివరగా.. చాలా ప్రత్యేకమైన వ్యక్తి మన జీవితంలోకి ప్రవేశించబోతున్నారు. వెయిట్ చేయండి.. అంటూ క్యాప్షన్ రాసి అభిమానులు, మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. ఇంతకీ ప్రభాస్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఏదైనా గుడ్ న్యూస్ చెప్పదలచుకున్నాడా ఏంటీ..? కొందరు నెటిజన్లు చర్చించుకుంటున్నారు. అయితే మరోవైపు ఇది కల్కి 2898 ఏడీకి సంబంధించిన అప్‌డేట్ అని.. మేకర్స్ అతి త్వరలోనే ఫస్ట్ సింగిల్‌ను లాంఛ్ చేయబోతున్నారని చర్చ నడుస్తోంది. విషయం ఏదైనా క్లారిటీ రావాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే. ఇక ఆ సస్పెన్స్ అప్‌డేట్ ఏంటో పక్కన పెడితే అభిమానుల ఆనందానికి మాత్రం అవధులు లేకుండా పోయాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే లాంఛ్ చేసిన కల్కి 2898 ఏడీ టైటిల్, గ్లింప్స్ వీడియో, టీజర్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతున్నాయి. ఈ చిత్రాన్ని జూన్ 27న విడుదల చేస్తున్నారు.



## సోషల్ మీడియాలో ట్రోల్ అవుతున్న రష్మిక మందన్న

టాలీవుడ్ స్టార్ నటి, నేషనల్ క్రష్ రష్మిక మందన్న గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఛలో సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి గీతా గోవిందం, సీతారామం, పుష్ప, వారసుడు, యానిమల్ సినిమాలతో తక్కువ సమయంలోనే స్టార్ నటిగా ఎదిగింది. ప్రస్తుతం ఈ నటి పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ పుష్ప2 సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో పాటు ధనుష్ కుబేరా సినిమాలో నటిస్తుంది. అయితే తాజాగా ఈ నటి సోషల్ మీడియాలో తెగ ట్రోల్‌కు గురవుతుంది. వివరాల్లోకెళితే.. రష్మిక రీసెంట్‌గా ముంబైలోని అటల్ బిహారీ వాజపేయి (అటల్ సేతు) బ్రిడ్జ్‌ను పొగుడుతూ ఒక వీడియో విడుదల చేసింది. ముంబైలోని అటల్ సేతు బ్రిడ్జ్‌ను చూపిస్తూ బీజేపీ హాయంలో భారతదేశం రోజురోజుకి మరింత అభివృద్ధి చెందుతుందని ఈ వీడియోలో చెప్పుకొచ్చింది. అయితే ఈ వీడియో బీజేపీ ప్రచారంలో ఒక భాగమే అని నెటిజన్లు మండిపడుతున్నారు. నిజాలను పక్కన పెట్టి అబద్ధపు ప్రచారాలతో బీజేపీ జనాలను మోసం చేస్తుంది అని.. ఈ ఉచ్చులో రష్మిక కూడా పడిపోయిందని నెటిజన్లు ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. మరోవైపు రీసెంట్‌గా రష్మిక మందన్న ఇంట్లో ఐటీ రైడ్ జరుగగా అక్రమంగా రూ. 4 కోట్లు బయటపడ్డట్లు తెలిసింది. అయితే ఈ విషయం కప్పిపుచ్చుకోవడానికే రష్మిక బీజేపీతో చేతులు కలిపినట్లు ఉందని నెటిజన్లు మండిపడుతున్నారు.



## ‘దేవర’ ఫస్ట్ సింగిల్ ప్రోమో వచ్చేసింది

స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం ‘దేవర’  కొరటాల శివ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. జాన్వీకపూర్  హీరోయిన్‌గా నటిస్తుంది. తొలిభాగం 2024 అక్టోబర్ 10న విడుదల కానుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అయితే మే 20న తారక్ పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ లాంఛ్ చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి ప్రోమోను విడుదల చేశారు మేకర్స్. అనిరుధ్ ఈ సాంగ్ పడినట్లు తెలుస్తుండగా.. ఈ ప్రోమోలో ఎన్టీఆర్ సముద్రంలోంచి పడవలో వస్తున్నట్టు కనిపిస్తుంది. ఇక బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అయితే ఒక రేంజ్‌లో అదిరిపోయింది. ఇక మే 19న వచ్చే ఫుల్ సాంగ్ కోసం తారక్ అభిమానులతో పాటు ప్రేక్షకులు సైతం ఎదురుచూస్తున్నారు. ఇక ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ఉన్న ఈ ప్రోమోనే మీరు చూసేయండి.




## కేన్స్‌లో ఊర్వశి మెరుపులు..

అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ఫ్రాన్స్‌లో జరిగే కేన్స్‌కు ప్రత్యేకత ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఎందరో సినీ తారలు ఈ కార్యక్రమంలో పాల్గొని రెడ్ కార్పెట్‌పై సందడి చేస్తుంటారు. ప్రస్తుతం 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా జరుగుతోంది. ఈ వేడుకల్లో బాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్స్ సందడి చేస్తున్నారు. ఇప్పటికే బాలీవుడ్ స్టార్, మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ బచ్చన్ రెడ్ కార్పెట్‌పై  క్యాట్ వాక్‌తో ఆకట్టుకోగా.. తాజాగా మరో నటి ఊర్వశి రౌతేలా  సైతం సందడి చేసింది. కస్టమ్ మేడ్ గౌనులో హొయలు పోతూ అందరినీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఊర్వశి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఏడాది కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ఐశ్వర్య తన కూతురు ఆరాధ్యతో కలిసి పాల్గొనింది. కియారా అద్వానీ, సోభితా దూళిపాళ, ఆదితి రావు హైదరీతో పాటు ఇతర బాలీవుడ్  నటీనటులు  కేన్స్‌లో దర్శనమివ్వనున్నారు.




# ఏపికి హోదా!

# తెలంగాణకు వద్దా?

## ఏపి మీద వున్న ప్రేమ... తెలంగాణ మీద లేదా?

## కాంగ్రెస్ విచిత్ర వైఖరి! బీజేపీది వింత ధోరణి.

## ఈ అంశంలో బీఆర్ఎస్ సుద్దపూస కాదు.



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- తెలంగాణపై ఇంకా చిన్నచూపేనా!
- ఇప్పుడు కూడా శీతకన్నేనా?
- కేంద్రంలో అధికారంలోకి వస్తే ఏపికి హోదా మీద కాంగ్రెస్ తొలి సంతకమా!
- తెలంగాణకు విభజన హామీలు ఉత్తమాటేనా!
- తెలంగాణలో అధికారం కావాలి.
- తెలంగాణ నుంచి ఎంపి సీట్లు కావాలి.
- తెలంగాణకు నిధుల విషయంలో చేతులెత్తేయాలి.
- తెలంగాణ ఇవ్వడమే కాంగ్రెస్ దృష్టిలో వరమా!
- బీజేపీ కంటికి అరవై ఏళ్ల గోస గుర్తు లేదా!
- కాంగ్రెస్ నేతలకు పట్టి లేదు.
- బీజేపీ అడిగినా పట్టించుకోదు.
- పదేళ్లలో బీఆర్ఎస్ కేంద్రంతో ఒక్కనాడూ కొట్లాడింది లేదు.
- నాయకులకు అడిగేందుకు నోరు రాదు.
- ఏపీ మీద ఎనలేని ప్రేమ.

**హైదరాబాద్,నేటిధాత్రి:**

ముందుగా ఒక్కమాట...ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు తప్ప, రాజకీయాలకు తావులేదు. సంకుచిత అభిప్రాయం అసలే కాదు....తెలంగాణ రాష్ట్ర విభజన జరిగిన నుంచి కాంగ్రెస్ పార్టీ ఒక మాట పదే పదే చెబుతోంది. ముఖ్యంగా రాహుల్ గాంధీ ఎన్నికల ప్రతి సందర్భంలోనూ చెబుతున్నారు. తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తాం...అంటున్నారు. అయినా ఆంధ్రప్రదేశ్ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించడం లేదు. ఇప్పట్లో ఆదరిస్తారన్న నమ్మకం అసలే లేదు. కాని పదేపదే ఆంధ్రప్రదేశ్ ప్రజల ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ పాకులాడుతోంది. కాంగ్రెస్‌ను ఆదరిస్తున్న తెలంగాణకు మాత్రం ఎలాంటి హామీ ఆనాటి నుంచి కూడా ఇచ్చింది లేదు. కొత్తగా ఇస్తామని చెబుతున్నదిలేదు. కేవలం తెలంగాణ ఇవ్వడమే గొప్ప అన్నట్లు అధికారం ఇవ్వండి అంటున్నారు. అసలు తెలంగాణ రాష్ట్రం గురించి జాతీయ పార్టీలైన బిజేపికి, కాంగ్రెస్‌కు ఆలోచించే తీరిక కూడా లేదా? ఇందులో బిఆర్ఎస్ పార్టీ సుద్దపూస కాదు. తెలంగాణ ప్రయోజనాల పేరుతో పదేళ్లపాటు అధికారం అనుభించిన బిఆర్ఎస్ పార్టీ కేంద్రంతో కొట్లాడింది లేదు. కేంద్రం నుంచి ప్రత్యేకంగా నిదులు తెచ్చింది లేదు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామన్న కాంగ్రెస్‌ను డిమాండ్ చేసింది లేదు. బిజేపిని అడిగింది లేదు. తెలంగాణకు ఏం ఎక్కువ వుంది? ఆంధ్రప్రదేశ్‌కు ఏం తక్కువ వుంది. ఒక రకంగా చెప్పాలంటే తెలంగాణ కంటే వంద రెట్ల వనరులు ఆంధ్ర ప్రదేశ్‌కే వున్నాయి. అయినా ఆయ్యో ఆంధ్రప్రదేశ్ అంటున్నారు. మాద్రాసు రాష్ట్రంలో వున్నప్పుడు విడిపోయింది ఆంధ్రప్రదేశ్. మద్రాసులో పెత్తనం సాగడం లేదని తెలంగాణను కలుపుకున్నారు. అరవై ఏళ్లు అరిగోస పెట్టారు. అందులో కాంగ్రెస్ పాత్రే ఎక్కువ. తెలంగాణకు హైదరాబాద్ వుందన్న మాటే కాని, మరో ఆదాయ వనరు వుందా? హైదరాబాద్ ఒక్క తెలంగాణ ప్రజలకే ఉపాది మార్గంగా వుందా? నిజం చెప్పాలంటే హైదరాబాద్‌లో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలన్నీ ఇతర రాష్ట్రాలకు చెందిన వాళ్లే కొట్టుకుపోతున్నారు. ఇది ముమ్మాటికీ నిజం. చివరికి తెలంగాణ రాజకీయాల్లో కూడా సీమాంధ్రకు చెందిన వాళు న్నారు. ఇతర రాష్ట్రాల వాళ్లున్నారు. ఇక రాష్ట్రం ఏర్పాటు తర్వాత తెలంగాణకు కొత్తగా వచ్చిందేమీ లేదు. తెలంగాణ విషయంలో ఆది నుంచి కాంగ్రెస్ విచిత్ర వైఖరి అనుసరించడం చూస్తూనే వున్నాం. దక్షిణాదిన తమిళనాడులో కాంగ్రెస్‌కు స్థానం లేదు. కేరళలలో అవకాశం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పట్లో తావు లేదు. కాని తెలంగాణలో కాంగ్రెస్ అదికారంలో వుంది. ఒక వేళ కేంద్రంలో కాంగ్రెస్ కూటమి అదికారంలోకి వస్తే తెలంగాణకు కూడా ప్రత్యేక హోదా ఇస్తామన్న మాట ఎందుకు చెప్పడం లేదు. ఎందుకు చెప్పరు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఎందుకు అడగరు. అసలు ఆంధ్రతో పోల్చుకుంటే తెలంగాణకు వున్న వనరులు చాలా తక్కువ. దేశంలో గుజరాత్ తర్వాత అంతటి సముద్ర తీరం వున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. గుజరాత్ సుమారు 1110కిలోమీటర్ల సముద్ర తీరంతో దేశ విదేశాల సముద్ర వ్యాపారాలు సాగుతున్నాయి. అక్కడి వారికి పెద్దఎత్తున ఉపాధి మార్గం అందుతోంది. మత్స్య పరిశ్రమ కూడా పెద్దఎత్తున ఆదాయాన్ని సమకూర్చుతోంది. ఇక ఆంధ్రప్రదేశ్ సుమారు 972 కిలోమీటర్ల సముద్ర తీరం వుంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సహజ ఓడ రేవు ఒక్క విశాఖలోనే వుంది. దేశంలో అన్ని ఓడరేవులు నిర్మాణం చేసినవే...కాని విశాఖ ఓడరేవు మాత్రం సహజంగా ఏర్పాటైంది. దానితోపాటు ఆంధ్రప్రదేశ్ మొత్తం అనేక ఓడరేవులున్నాయి. పెద్దఎత్తున విదేశీ వ్యాపారం జరుగుతోంది. మత్స్య పరిశ్రమకు వుంది. వాటికి తోడు గోదవరి, కృష్ణా, పెన్నా వంటి జీవ నదులతో అన్నపూర్ణగా విరాజిల్లుతోంది. తెలంగాణ ఆదాయం కంటే ఏమి తీసిపోలేదు. నిజం చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్ ఆదాయంలో తెలంగాణ దరిదాపుల్లో కూడా లేదు. అయినా జాతీయపార్టీలకు ఆంధ్ర ప్రదేశ్ అంటేనే ఎంతో సానుభూతి.

### ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం జాతీయ ప్రాజెక్టు ఇచ్చారు.

కాకపోతే అక్కడి రాజకీయ క్రీడలో నిర్మాణం వెనుకబడిపోయింది.. అది ఆ రాష్ట్ర రాజకీయ పార్టీల తప్పు. ఇక తెలంగాణ ఏర్పాటైన తర్వాత ఏడు మండలాలను బలవంతంగా ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. ఆంధ్రకు రాజధాని లేదని అందుకోసం ప్రత్యేకంగా నిధులిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీని పక్కన పెట్టి, ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చారు. అలా ఆంధ్రప్రదేశ్‌కు అనేక రకాల మేలు చేశారు. అయినా బిజేపిని ఆంధ్రప్రదేశ్ ప్రజలు నమ్మలేదు. ఆ పార్టీకి స్థానం లేదు. తల్లిని చంపి పిల్లను బతికించారంటూ ప్రదాని మోడీ పదే పదే అనేక సార్లు ప్రస్తావిస్తూ వచ్చారు. ఆంధ్రప్రదేశ్‌పై తన ప్రత్యేక ప్రేమను పలుసార్లు ప్రకటించుకున్నారు. కాని ఏనాడు తెలంగాణ ప్రయోజనాల గురించి ఆలోచించలేదు. తెలంగాణకు సాయంచేస్తామని ఏనాడు చెప్పలేదు. ఒక దశలో ఉత్తరాది రాష్ట్రాల ఎన్నికల్లో బిహార్ లాంటి రాష్ట్రాలకు ఏక కాలంలో రూ.80 వేల కోట్ల వరాలు ప్రకటించారు. కాని తెలంగాణకు ఏనాడు ఒక్క ప్రాజెక్టు ఇచ్చింది లేదు. తెలంగాణకు విభజన చట్టంలో పొందు పర్చిన ఐటిఐఆర్‌ను తీసుకెళ్లారు. వరంగల్‌లో కోచ్ ప్యాక్టరీ ఇవ్వలేదు. బయ్యారం ఉక్కు ప్యాక్టరీ మంజూరు కాలేదు. ఒక్క జాతీయ సాగునీటి ప్రాజెక్టు మంజూరు చేయలేదు. ఇక హోదా ప్రస్తావన ఎవరూ తేలేదు. పదేళ్ల పాటు కేంద్రంలో సఖ్యత ప్రదర్శించిన బిఆర్ఎస్ పార్టీ సాధించిన నిధులు లేవు. మోదీతో కొట్లాడింది లేదు. కాని కేసులు మాత్రం ఎదుర్కొంటున్నారు. మోదీతో కొట్లాడినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారు. నిజంగా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ కొట్లాడిన చరిత్ర ఎక్కడా లేదు. కేవలం రాజకీయాల కోసం తప్ప, రాష్ట్ర ప్రయోజనాల కోసం పాకులాడనట్లు కనిపించింది లేదు. సాక్ష్యాత్తు కల్వకుంట్ల కవిత పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరారు. కాని తెలంగాణకు కూడా ఇవ్వాలని అడగలేదు. తెలంగాణ ధనిక రాష్ట్రం మాకు కేంద్రం ఆసరా అక్కరే లేదన్నట్లు కేసిఆర్ బీరాలు పలికారు. తెలంగాణను అప్పుల్లోకి నెట్టారు. ఈ విషయాన్ని గుర్తు చేసే కాంగ్రెస్ పెద్దలు తెలంగాణకు ప్రత్యేక హోదా ఎందుకు అడగరు?

### ఆంధ్రప్రదేశ్‌లోనైనా రాజకీయ పార్టీలు రాజకీయమే చేశాయి.

బిజేపితో పొత్తుకోసం అవసరాన్ని బట్టి పాకులాడడం, మనుగడ కోసం కొట్లాడినట్లు నటించడం, యూటర్న్‌లు తీసుకోవడం తప్ప చంద్రబాబు చేసిందేమీ లేదు. ప్రత్యేక హోదా కోసం కొట్లాడతామని చెప్పిన జగన్ సాధించేందేమీ లేదు. ఆయన అదికారంలోకి వచ్చిన తర్వాత ఏనాడు అడిగింది లేదు. కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వమంటే చంద్రబాబు తలూపారు. ప్రత్యేక ప్యాకేజీ ప్రకటిస్తే అదే మహా ప్రసాదమన్నారు. రెండు లక్షల కోట్లు ఇస్తామంటే అదే మహాభాగ్యమన్నారు. అదే సమయంలో పవన్ కళ్యాణ్ పాచిపోయిన లడ్డూలంటూ వెటకారం చేశారు. ఇప్పుడు మళ్లీ అదే బిజేపిని ఆకాశానికి ఎత్తుకుంటున్నారు. కాని ప్రత్యేక హోదా అన్న డిమాండ్ ఏనాడో వదిలేశారు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్‌కు ఆ అవసరం లేదు. కాని కాంగ్రెస్ పదే పదే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామంటోంది. కనీసం అప్పుడైనా తెలంగాణ కాంగ్రెస్ నేతలకు చలనం కలగడం లేదు. కేంద్రంలో అధికారంలోకి వస్తే మాకూ ప్రత్యేక హోదా ఇవ్వాలని తెలంగాణ నేతలు కోరిన సందర్భం ఒక్కటి కూడా లేదు. ఒక్కసారి ప్రత్యేక హోదా ప్రకటిస్తే ఏటా కనీసం రూ.40వేల కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు వచ్చే అవకాశం వుంది. పైగా రాష్ట్ర పన్నులను కేంద్రం మినహాయించుకుంటుంది. పెద్దఎత్తున పెట్టుబడులు వస్తాయి. అంటే అటు కేంద్రం ప్రత్యేకంగా ఇచ్చే నిధులు, ఇటు కేంద్రానికి వెళ్లకుండా రాష్ట్రానికే ఉపయోగపడే పన్నులతో తెలంగాణ ఎంతో అభివృద్ధి జరిగేది. కొన్ని లక్షల మందికి సొంత ఇండ్ల నిర్మాణం జరిగేది. పెద్దఎత్తున ప్రభుత్వ విద్య అందుబాటులోకి వచ్చేది. పేదలకు మరింత ఉచిత వైద్యం అందేందుకు దోహదపడేది. కొత్త కొత్త ప్రాజెక్టులు వచ్చేవి. పారిశ్రామికంగా రాష్ట్రం మరింత పురోభివృద్ధి జరిగేది. కాని బిఆర్ఎస్‌కు పట్టలేదు. కేసిఆర్‌కు పదేళ్లు ఆ సోయిలేదు. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో వుంది. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలిన కోరుకుంటోంది. తెలంగాణ ప్రజలు కూడా కాంగ్రెస్‌కు పెద్దఎత్తున మద్దతు పలుకుతున్నారు. అధికారం కట్టబెట్టారు. అయినా తెలంగాణకు ప్రత్యేక హోదా ఇస్తామని డిల్లీ పెద్దలు చెప్పడం లేదు. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు అడగడం లేదు. ఇప్పటికైనా అడుగుతారో...లేదా ఈ మాత్రం చాలనుకొని ఊరుకుంటారో చూద్దాం...అంతే కాకుండా ఒకవేళ బిజేపి మళ్లీ కేంద్రంలో అధికారంలోకి వస్తే, రాష్ట్ర బిజేపి నేతలు కనీసం మాట వరసకైనా డిమాండ్ చేస్తారో లేదో చూద్దాం..తెలంగాణ ప్రయోజనాల కోసం ఎవరు పాటుపడతారో ఇప్పటికైనా తెలుసుకుందాం!!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999